వాయిస్
హైదరాబాద్
ఆదివారం 18 అక్టోబరు 2026



## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

### తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

### బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు

కరీంనగర్,అక్టోబర్ 18(వాయిస్ టుడే): తెలంగాణ పండుగలకే తలమానికమైన సద్దుల బతుకమ్మ వేడుకలు కరీంనగర్ నగరంలో ఎంతో వేడుకగా,అత్యంత వైభవంగా జరిగాయి.సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని కరీంనగర్ నగరంలోని భగత్ నగర్ లో భగత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్,ఆదర్శ జై భీమ్ యూత్ క్లబ్,చైతన్య యూత్ క్లబ్, పెద్దమ్మ యూత్ క్లబ్, కపిలేశ్వరరస్వామి ఆలయం వద్ద, సాయి కృష్ణ థియేటర్ వద్ద మరియు రాంనగర్ సత్యనారాయణ స్వామి టెంపుల్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను అత్యంత కోలాహలంగా నిర్వహించారు.ఈ వేడుకలకు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్,మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూతెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు,పూల పండుగ బతుకమ్మ ఒక దివ్యమైన ప్రతీక అన్నారు.ఆడపడుచులందరూ ఒకే చోటికి చేరి ఐక్యతతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకునే ఈ పండుగ ప్రకృతిని ఆరాధించే గొప్ప సంప్రదాయాన్ని చాటిచెబుతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గాజ రమ- శివరాం,పొన్నం లక్ష్మి- మొండయ్య గౌడ్,వివిధ యూత్ సంఘాల సభ్యులు,కాలనీ పెద్దలు, స్థానిక నాయకులు మహిళలు పాల్గొన్నారు.



## దాతల సహకారం అభినందనీయం

కోదాడ , వాయిస్ టుడే ప్రతినిధి : సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం త్రిపురవరం పాఠశాలకు 10 లక్షల విరాళంతో పాఠశాలలో నూతన తరగతి గది నిర్మాణ శంకుస్థాపన హైదరాబాద్ వాస్తవ్యులు ఎన్ఆర్ఐ డాక్టర్ శ్రీ చెమిటి గంటి పుండరీకాక్షుడు , సతీమణి సుందరి 10 లక్షల రూపాయల విరాళముతో నూతన తరగతి గది నిర్మాణమునకు , దాతల సమక్ష ంలో శంకుస్థాపన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి శ్రీ తల్లాడ శ్రీనివాసరావు , సర్పంచ్ మాదాసు జ్యోతి కృష్ణ , ఏ ఏ పీ సి చైర్మన్ కందుల కృష్ణవేణి, ఉపసర్పంచి మామిడి నరసింహారావు ,గ్రామ పెద్దలు, గ్రామ యువత, సమ భావన సంఘాల సభ్యులు, హెచ్ఎం బోళ్ళ శ్రీదేవి ఉపాధ్యాయులు అపర్ణ మేడం, మైధిలి , శేఖర్ , ప్రియాంక, కావ్య, సారిక, విద్యార్థులు వారి తల్లిదండ్రుల సమక్షంలో నూతన తరగతి గది శంకుస్థాపన జరిగినది. ఈ సందర్భంగా దాతలను గ్రామస్తులు,హెచ్ఎం బోళ్ల శ్రీదేవి గ్రామ పెద్దలు సన్మానించారు.



## హుస్నాబాద్‌లో అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు

### ఎల్లమ్మ చెరువు కట్టపై ఆడపడుచుల ఆటపాటల సందడి

హుస్నాబాద్: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు హుస్నాబాద్‌లోని ఎల్లమ్మ చెరువు కట్ట వద్ద ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సోదరీమణులతో కలిసి బతుకమ్మ ఆటల్లో పాల్గొని వేడుకలను ఉత్సాహంగా ఆస్వాదించారు. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలతో చెరువు కట్ట పండుగ శోభను సంతరించుకుంది. ఈ వేడుకల్లో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మీ, వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. మహిళలతో కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటల్లో సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మ పండుగ ప్రతి ఇంటా సంతోషాలు, సిరిసంపదలు నింపాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.



# నాడు వెలవెల.. నేడు కల కల

### కోదాడ సంత అభివృద్ధిలో మార్క్ చూపిస్తున్న మార్కెట్ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్

### దళారులకు అడ్డుకట్ట వేసిన చైర్మన్

### కోదాడ పట్టణంలో పశువులసంత అభివృద్ధిపై తనదైన శైలిలో ప్రత్యేక ఫోకస్

(కోదాడ వాయిస్ టుడే ప్రతినిధి )

సింప్లిసిటీ ఎలాంటి ఆర్భాటాలు లేకుండా తన వంతుగా సంత అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ. చెక్ పోస్ట్ వద్దకు స్వయంగా వెళ్లి రికార్డుల పరిశీలన చేస్తున్న చైర్మన్ తిరుపతమ్మ. తనకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహించాలని సంత లో ఎక్కడ అవినీతి లేకుండా చేసిన చైర్మన్. నీతి నిజాయితీగా పనిచేయాలని ఉద్దేశంతో కష్టపడ్డ కార్యకర్తలను గుర్తించి నిజమైన పార్టీ కార్యకర్తకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా చదువుకున్న మహిళకు అవకాశం ఇవ్వాలని ఉద్దేశంతో స్థానిక శాసనసభ్యులు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లకు నమ్మకాస్తులుగా కరుడుగట్టిన పార్టీ విధేయుడైన పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు మండలంలో పార్టీని ముందుండి నడిపించిన వేపూరి తిరుపతమ్మ సుధీరులకు కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు అప్పగించారు మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు.



అప్పటినుండి తనకచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహించాలని సంకల్పంతో సంత అభివృద్ధి కోసం ఎన్ని ఇబ్బందులు ఉన్నా సరే ముందు సంతలో ఉన్న లోటుపాట్లను తెలుసుకొని రైతులకు వ్యాపారస్తులకు అందుబాటులో ఉంటూ వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తన వంతుగా సంత అభివృద్ధిని చేసుకుంటూ ముందుకు వెళు తున్నారు చైర్మన్ తిరుపతమ్మ సుధీర్.

గత 10 సంవత్సరాలకు ముందు పదవిలో కి రానప్పుడు దళారులు పిసి వసూలు అంటూ వ్యాపారస్తులను రైతుల దగ్గర బెదిరింపులు చేసి డబ్బులు వసూలు చేసేవారు సంత అభివృద్ధిని పూర్తిగా నిర్వీర్యం చేసి ఎక్కడ వేసిన గొంగడి లెక్క ఉన్న సంతను నేడు తాగునీటికి ఇబ్బంది లేకుండా పరిశు భ్రంగా ఉంచుతూ దందాలు లేకుండా బెదిరింపులు లేకుండా పిసి వసూలు లేకుండా చేసి నేరుగా రైతులకు వ్యాపారస్తులు సంతకు వచ్చి కొనుగోలు అమ్మకాలు చేసే విధంగా వ్యాపారస్తులు రైతులను అడిగి వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్వయంగా వారితోనే పాలకవర్గ సభ్యులతో చర్చించి మంచి నిర్ణయాలు తీసుకుంటున్నారు రహదారులకు చెస్ కట్టుకునే విషయం లో కఠినమైన నిర్ణయాలు తీసుకుంటూ రైతులతో వ్యాపారస్తులతో శభాష్ అనిపించు కుంటున్నారు నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు చేసే వ్యాపారస్తుల వాహనాలు కట్టే చేస్ విషయంలో ఎలాంటి అవక తవకలు జరగకుండా స్వయంగా రాత్రి పగలు చెక్ పోస్ట్ ల వద్ద తనిఖీ చేస్తూ సంత ఆదాయానికి గండి పడకుండా తన అభివృద్ధి మార్క్ చూపిస్తూ సింప్లిసిటీగా ఉంటూ ఎలాంటి ఆర్భాటాలు చేయకుండా సంత ఆదాయాన్ని పెంచడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు మహిళా చైర్మన్ వేపూరి తిరపతమ్మ సుధీర్ పాలకవర్గ సభ్యులు సంబంధిత సిబ్బందితో సహకారంతో అందరిని సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నారు.



## భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ వద్దిరాజు

### మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్‌భాస్కర్, నన్నపనేని నరేందర్‌తో కలిసి ప్రత్యేక పూజలు

వరంగల్: బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర ఆదివారం వరంగల్‌లోని చారిత్రక శ్రీ భద్రకాళీ అమ్మవారి ఆలయాన్ని సందర్శించారు. ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్, మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్, కూసం శ్రీనివాసులుతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయానికి చేరుకున్న వారికి ఆలయ కమిటీ సభ్యులు, వేద పండితులు మేళతాళాలు, పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని తమ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు వద్దిరాజు రవిచంద్ర, దాస్యం వినయ్‌భాస్కర్, నన్నపనేని నరేందర్, కూసం శ్రీనివాసులను శాలువాలతో సత్కరించారు. అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేసి ఆశీర్వచనాలు పలికారు.



## ఇసోజిపేటలో దుర్గాభవాని అమ్మవారికి ప్రత్యేక పూజలు

### గ్రామస్థులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్న మాజీ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి

### శాలువాతో ఘనంగా సన్మానించిన గ్రామస్థులు

పుల్కల్: సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం ఇసోజిపేట గ్రామంలోని శ్రీ దుర్గాభవాని అమ్మవారిని బీఆర్ఎస్ నేత, మాజీ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి గ్రామస్థులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో మొక్కులు సమర్పించారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, గ్రామంలో శాంతి సౌభాగ్యాలు వెల్లి విరియాలని ప్రార్థించారు. పండుగ వాతావరణంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజ ల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు. అనంతరం గ్రామస్థులు మఠం బిక్షపతిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, అమ్మవారి భక్తులు పాల్గొన్నారు.

# సర్ రద్దు.. జ్ఞానేష్ కుమార్ వద్దు!

### ఓటు చోరీపై ఈ నెల 23న దేశవ్యాప్త మహా ఉద్యమం

### వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్

భద్రాచలం, అక్టోబర్ 18 : దేశంలో జరుగుతున్న ఓటు చోరీ ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని, మైనార్టీ, దళిత, గిరిజన వర్గాల ఓట్లను తొలగిస్తున్నారనే ఆరోపణలకు కారణమైన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను రద్దు చేయాలని, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న దేశవ్యాప్తంగా మహా ఉద్యమానికి శ్రీకారం చుట్టనున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ ప్రకటించారు. ఆదివారం భద్రాచలంలోని స్థానిక చంద్రరావు భవనంలో సీపీఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

#### మైనార్టీ, దళిత, గిరిజన ఓట్లే లక్ష్యంగా తొలగింపులు

'సర్ రద్దు.. జ్ఞానేష్ కుమార్ వద్దు' అనే నినాదం దేశవ్యాప్తంగా మారుమోగుతోందని బి. వెంకట్ అన్నారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పేరుతో దేశవ్యాప్తంగా సుమారు 13 కోట్ల ఓట్లను తొలగించారని ఆయన ఆరోపించారు. తొలగించిన ఓట్లలో మైనార్టీ, దళిత, గిరిజన, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల ఓట్లు అధికంగా ఉన్నాయని విమర్శించారు. ఈ పరిణామాలు ప్రజాస్వామ్య హక్కులను దెబ్బతీసేలా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

#### ఎన్నికల కమిషన్ తీరుపై తీవ్ర విమర్శలు...

ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా నేతృత్వంలో ఎన్నికల కమిషన్ పనిచేస్తోందని బి. వెంకట్ ఆరోపించారు. భారత రాజ్యాంగం ప్రజలకు కల్పించిన ఓటు హక్కును కాపాడాల్సిన ఎన్నికల కమిషన్ తీరుపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. ఓటు చోరీకి సంబంధించిన ఆరోపణలపై జ్ఞానేష్ కుమార్, మోదీ, అమిత్ షాల పాత్రపై సుప్రీంకోర్టు విచారణ జరపాలని డిమాండ్



చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియ అమలు చేసిన రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల నిర్వహణపై కూడా సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు.

ప్రజాతంత్ర శక్తులతో ఐక్య ఉద్యమం.....!

దేశంలో ఓటు హక్కు పరిరక్షణ కోసం సీపీఎం దేశవ్యాప్త ఆందోళనకు కార్యాచరణ రూపొందించిందని బి. వెంకట్ తెలిపారు. ఇప్పటికే ఢిల్లీ వేదికగా మేధావులు, ప్రజాతంత్ర శక్తులు, ప్రజా సంఘాలు, అభ్యుదయవాదులతో ఐక్య వేదికను ఏర్పాటు చేసి ఉద్యమ కార్యాచరణ సిద్ధం చేసినట్లు వెల్లడించారు. జంతర్‌మంతర్ వేదికగా సాగిన పోరాటాన్ని దేశవ్యాప్తంగా విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కలిసి వచ్చే బీజేపీ వ్యతిరేక శక్తులను కలుపుకొని ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఎల్ నేనో ప్రభావంతో దేశవ్యాప్తంగా కరువు తాండవం చేస్తుంటే దేశ సంపదను అదాని అంబానీలకు మోడీ సర్కార్ కట్టబెడుతుందని అన్నారు. రాష్ట్రంలోనూ సైతం బిజెపి విధానాన్ని కొనసాగుతుందని వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కార్మికులు పూట గడవని పరిస్థితి నెలకొంటున్న ప్రభుత్వం చోద్యం చూస్తుందని వెంకట్ ఆరోపించారు. సాగులూరు లేక రైతులు పనులు లేక కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న రాజకీయ ప్రసంగాలకే ప్రజాప్రతినిధులు పరిమితం కావడం సరైనది కాదని అన్నారు. పౌరుడి హక్కు అయినా ఓటు కోసం ఓ పక్క ఉద్యమాలు నిర్వహిస్తూనే మరోపక్క కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ పోరాటాలను ఏకకాలంలో నిర్వహిస్తామని అన్నారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.బి. నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు డి. సీతాలక్ష్మి బూర్గంపాడు మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## తెలంగాణ సంస్కృతికి పూర్వవైభవం తెచ్చిన ఘనత కేసీఆర్‌దే: ఎంపీ వద్దిరాజు

### కొత్తగూడెం, పాల్వంచలో దుర్గామాత మండపాల సందర్శన..

### బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు

కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం రాత్రి కొత్తగూడెం, పాల్వంచ ప్రాంతాల్లోని పలు దుర్గామాత మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బతుకమ్మ సంబరాల్లో పాల్గొని మహిళలతో కలిసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు మన భాష, యాస నిరాదరణకు గురయ్యాయని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో స్వరాష్ట్రం సిద్ధించిన తర్వాత తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, భాష, యాసలకు పూర్వవైభవం వచ్చిందని పేర్కొన్నారు. గతంలో అపహాస్యానికి గురైన తెలంగాణ యాసను ప్రస్తుతం సినీ పరిశ్రమలో విస్తృతంగా ఉపయోగిస్తున్నారని తెలిపారు. పూలను ఆరాధించే బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడపడుచులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.కొత్తగూడెంలోని 7వ డివిజన్‌తో పాటు 45వ డివిజన్‌లో కాకతీయుల కాలం నాటి పురాతన శివాలయం వద్ద నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు ఎంపీ హాజరయ్యారు. కొబ్బరికాయ కొట్టి వేడుకలను ప్రారంభించి, బతుకమ్మను ఎత్తుకున్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**